నిజం
దృష్టి తెలుగు న్యూస్
శుక్రవారం 24-04-2026

# కార్య దక్షత కఠోర దీక్షతో పవిత్రమైన గంగను దివి నుండి భువికి తీసుకువచ్చిన మహనీయుడు శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి

## రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు: వడ్డేపల్లి రాజేశ్వరరావు

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 23:** కార్యదక్షత, కఠోరదీక్ష, సడలని ఆత్మ విశ్వాసం, సాధించేదాకా చేసే అలుపెరుగని పోరాటం శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి మహనీయునికి ఆభరణాలనీ రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో షిరిడి హిల్స్ సగర సంగం కార్యాలయంలో బుధవారం జరిగిన శ్రీశ్రీశ్రీ భగీరథ జయంతి వేడుకల్లో రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి కృతయుగం నుండి నేటి కలియుగం వరకు కార్యసాధకుడిగా చరిత్ర పుటల్లో వాసికెక్కి ఎందరికో ప్రతిరూపంగా నిలిచిన శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి యావత్తు సగర జాతికి కుల గురువు కావడం విశేషం అన్నారు. ప్రతి ఏటా ఆ మహనీయుని జయంతిని ఘనంగా జరుపుకొని మనసారా స్మరించుకోవడం అభినందనీయం అన్నారు. షట్ చక్రవర్తుల్లో ఒకరైన సగర చక్రవర్తి వంశానికి చెందిన సగర భగీరథుడు పూర్వీకుల (తాతల) పునర్జీవితానికై కఠోర యజ్ఞతపస్సును చేశారు. ఓ ముని శాపం కారణంగా గుట్టలుగా పడి ఉన్న పూర్వీకుల పార్థివదేహ భష్మీపటలం పై ఆ పరమ శివుడి జటాజూటం నుండి వెలువడే గంగను పారిస్తే శాప విముక్తి గావిస్తారని తెలిసి ఆ నీలకంఠుడి కోసం ఒంటి కాలుపై నిల్చొని కఠోర తపస్సు చేసి చివరికి పరమ శివుణ్ణి మెప్పించి దివి నుండి భువికి గంగమ్మను తీసుకువచ్చి 60 వేల మంది నగరులను విముక్తుల్ని చేసి కొత్త జీవితాన్ని అందించిన ధీరోదాత్తుడు శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి అన్నారు. అంతేకాకుండా సర్వ జీవులకు ప్రాణాధారమైన గంగమ్మను అందించిన శ్రీశ్రీశ్రీ నగర భగీరథ మహర్షి జయంతి యావత్తు జాతి స్మరించుకునే విధంగా అత్యంత ఘనంగా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణం అన్నారు. సగర సంగం అధ్యక్షులు వేముల సుదర్శన్ సాగర్ ప్రధాన కార్యదర్శి ఎం ఎస్. భీమయ్య సాగర్ కోశాధికారి ఎం. వెంకటరమణ సాగర్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘం సగర మహిళా సంఘం సగర యువజన సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఉపనయనం ధర్మానికి ప్రతీక
### ఒడుగు అద్భుతం, అద్వితీయం
### ఆదర్శంగా ఆకెళ్ళ నాగ భైరవ ఆరుష్ ఒడుగు

ఉపనయనం హిందూ సాంప్రదాయంలో అత్యంత ముఖ్యమైన, 16 షోడశ సంస్కారాలలో ఒకటైన 'ద్విజన్మ' ఘట్టం. ఇది బాలుడికి గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించి, బ్రహ్మచర్యం, వేదాధ్యయనం, క్రమశిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవితంలోకి ప్రవేశం కల్పిస్తుంది. ఈ వేడుకలో యజ్ఞోపవీత ధారణ ప్రధానం, ఇది విద్యార్థిగా కొత్త బాధ్యతలను సూచిస్తుంది.

### ఉపనయనం ముఖ్య ఉద్దేశం

ఉపనయనానికి అర్ఘ్యము ప్రధానం. ఉపనయనం చేయించుకున్న వారు ధర్మబద్ధుడై, త్రికాల సంధ్య చేయాల్సి ఉంటుంది. కానీ నేటి ఆధునిక యుగంలో కనీసం ద్వికాల సంధ్య వనరించి అర్ఘ్యము గాయత్రీ మహా జపాలు తప్పనిసరి చేయాల్సి ఉంటుంది.

### ఉపనయన సంస్కారం ముఖ్యాంశాలు:

అర్థం: 'ఉప' అంటే దగ్గరగా, 'నయనం' అంటే తీసుకువెళ్లడం. అంటే గురువు వద్దకు లేదా దైవం (గాయత్రి) వైపు తీసుకువెళ్లడం.

ప్రధాన ఆచారాలు: రక్షా బంధనం అండ్ కేశఖండన: బాలుడికి శుద్ధి చేసి, శిఖను ఉంచి కేశఖండన చేస్తారు. యజ్ఞోపవీత ధారణ: బ్రాహ్మణ, బాలురు పవిత్రమైన జంధ్యాన్ని ధరిస్తారు. గాయత్రీ మంత్రోపదేశం (బ్రహ్మోపదేశం): తండ్రి లేదా గురువు బాలుడి చెవిలో గాయత్రీ మంత్రాన్ని ఉపదేశిస్తారు, ఇది మేధస్సును పెంపొందిస్తుందని నమ్ముతారు.

మొదటి భిక్ష: బాలుడు తన తల్లి నుండి మొదటి భిక్ష స్వీకరిస్తాడు. వయస్సు అండ్ సమయం: సాధారణంగా 7, 9, 11,లేదా 13 ఏళ్ల వయస్సులో, ఉత్తరాయణ కాలంలో చేయడం మంచిది.

ప్రాముఖ్యత: ఈ సంస్కారం తర్వాత బాలుడు వేదాధ్యయనానికి, హోమాది క్రతువులు చేయడానికి అర్హత పొందుతాడు.

ఈ వేడుక బాలుడిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడానికి క్రమ శిక్షణతో కూడిన జీవితానికి పునాది వేస్తుంది.

2 సంప్రదాయం పాటించడానికి మీకు ఎవరు స్ఫూర్తి ?

జా) ఆది శంకరాచార్యులు: సనాతన ధర్మాన్ని, వేద విద్యను ఎలా కాపాడాలో ఆయన జీవితం మనకు నేర్పుతుంది.

స్వామి వివేకానంద: ఉపనయనం అంటే కేవలం జంధ్యం వేసుకోవడం కాదు, అది గాయత్రీ మంత్ర సాధన ద్వారా బుద్ధిని వికసింపజేసుకోవడం అని ఆయన ప్రబోధించారు.

కుటుంబశీ, పురోహితులు/గురువులు: మీ కుల ధర్మాన్ని, గోత్రాన్ని అనుసరించి సరైన పద్ధతిని సూచించే గురువుల మార్గదర్శకత్వం తీసుకోవడం శ్రేయస్కరం

3 మీ నాన్నకి, మీ అమ్మకీ ఉన్న దైవ భక్తి, ఆధ్యాత్మికచింతన ?

తల్లి – మొదటి గురువు

చాలామందికి ఆధ్యాత్మికత అనేది అమ్మ నుండే మొదలవుతుంది.

నిత్య పూజ: ఉదయాన్నే దీపం వెలిగించడం, శ్లోకాలు చదవడం వంటి పనుల ద్వారా అమ్మ మనకు క్రమశిక్షణను, భక్తిని పరిచయం చేస్తుంది.

కథలు: రామాయణ, భారత గాథలను కథలుగా చెప్పడం ద్వారా ఏది ధర్మం, ఏది అధర్మం అనే విచక్షణను అమ్మే మనలో నాటుతుంది.

తండ్రి – మార్గదర్శి:

నాన్న ఇచ్చే ఆధ్యాత్మిక చింతన ధైర్యాన్ని, బాధ్యతను నేర్పుతుంది.

ధర్మ పాలన: కుటుంబ బాధ్యతలను నెరవేరుస్తూనే సత్యమార్గాన్ని అనుసరించడం నాన్న ద్వారా మనం నేర్చుకుంటాం.

ఆచార వ్యవహారాలు: సంధ్యార్పణ చేయడం, యజ్ఞ యాగాల్లో పాల్గొనడం లేదా ప్రాచీన సాంప్రదాయాలను పాటించడం ద్వారా నాన్న మన మూలాలను గుర్తుచేస్తారు.

సనాతన ధర్మంలో వీరి ప్రాముఖ్యత

సనాతన ధర్మం ప్రకారం, భగవంతుడు ప్రతిచోటా ఉంటాడు, కానీ మనం ఆయనను చూడలేము. అందుకే భగవంతుడు తల్లి, తండ్రి, గురువు రూపంలో మన ముందు ఉంటాడని పెద్దలు చెబుతారు. సేవయే భక్తి, సంస్కారం: తల్లిదండ్రుల ఆధ్యాత్మిక చింతన కేవలం పూజలకే పరిమితం కాదు; అది వారి ప్రవర్తనలో, వారు మనకు నేర్పే విలువలలో ప్రతిబింబిస్తుంది.

4 మీ ఇంటికి ప్రత్యేకఇలవేల్పు ఎవరు ?

సుబ్రహ్మణ్యేశ్వరుడు

5 ఒడుగు చేయించిన బ్రహ్మ గారి పేరు ఏమిటి ?

జా) బ్రహ్మ సాయి పంతులు

6.ఒడుగులో ఏ రోజు ఏ కార్యక్రమం చేశారు ?

సనాతన ధర్మంలోని కొన్ని ప్రత్యేక సాంప్రదాయాలలో, ఉపనయనం త్రిరాత్ర దీక్ష పద్ధతిలో జరుగుతుంది.

త్రిరాత్ర దీక్ష: 'త్రిరాత్ర' అంటే మూడు రాత్రులు. ఉపనయన సంస్కారం జరిగిన తర్వాత, బాలుడు వరుసగా మూడు రాత్రులు కొన్ని ప్రత్యేక నియమాలను, వ్రతాలను పాటించడాన్ని త్రిరాత్ర దీక్ష అంటారు.

ఈ దీక్షలో పాటించే తంతు:

అఖండ దీపం: దీక్షా కాలంలో మూడు రోజులు నిరంతరం అఖండ దీపాన్ని వెలిగించి ఉంచుతారు.

నియమబద్ధ జీవితం: బ్రహ్మచారి ఈ మూడు రోజులు కఠినమైన నియమాలను పాటించాలి. ఉప్పు, కారం లేని సాత్విక ఆహారం తీసుకోవడం, నేలపైనే నిద్రించడం వంటివి ఇందులో భాగం.



గాయత్రీ సాధన: ఉపదేశం పొందిన గాయత్రీ మంత్రాన్ని ఈ మూడు రోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో జపిస్తారు. సంధ్యావందనం వంటి నిత్యకర్మలను ఆచార్యుల పర్యవేక్షణలో చేస్తారు.

అగ్ని కార్యాలు: ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం సమిధలతో హోమం (సమిదాధానం) చేయడం ఈ దీక్షలో ముఖ్యమైన భాగం. ఈ త్రిరాత్ర దీక్ష ద్వారా బాలుడు బ్రహ్మచర్య జీవితానికి సంపూర్ణంగా సంసిద్ధుడవుతాడని, శారీరక, మానసిక శుద్ధి జరిగి, వేదాధ్యయనానికి కావాల్సిన తేజస్సు, ఏకాగ్రత లభిస్తాయని సనాతన ధర్మం చెబుతుంది. ఇది బ్రహ్మచర్యాన్ని పటిష్టం చేసే ఒక వ్రతంలాంటిది. ఉపనయన సంస్కారం (ఒడుగు) అనేది సనాతన ధర్మంలో అత్యంత కీలకమైన ఘట్టం. ఇది కేవలం ఒక వేడుక కాదు, ఇది ఒక బాలుడు 'విద్యార్థి'గా మారి, ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ప్రారంభించే "ద్విజ" (రెండవ జన్మ) ప్రక్రియ. ఆపస్తంబ వంటి గృహ్య సూత్రాలను అనుసరించి జరిగే ఈ సంస్కారంలోని ప్రధాన ఘట్టాలు

### ఇక్కడ ఉన్నాయి.

మాతృభోజనం: ఉపనయనానికి ముందు బాలుడు తన తల్లితో కలిసి చివరిసారిగా ఒకే కంచంలో భోజనం చేస్తాడు. ఇప్పటివరకు అమ్మ చాటు బిడ్డగా ఉన్న బాలుడు, ఇకపై గురుకులానికి వెళ్లి క్రమశిక్షణతో కూడిన జీవితం గడపబోతున్నాడని దీని అర్థం.

**వపనం:** బాలుడికి జుట్టు తీయించి, శిఖ ఉంచుతారు. ఇది శుచికి, కొత్త జీవితం పట్ల అంకితభావానికి సంకేతం. అనంతరం మంగళస్నానం చేయిస్తారు.

### యజ్ఞోపవీత ధారణ (జంధ్యం వేయడం)

ఇది అత్యంత ముఖ్యమైన ఘట్టం. మూడు పోగులు ఉన్న యజ్ఞోపవీతాన్ని ధరింపజేస్తారు. ఈ మూడు పోగులు దేవ ఋణం, పితృ ఋణం, ఋషి ఋణంలను గుర్తుచేస్తాయి. అలాగే ఇవి గాయత్రీ మంత్రంలోని మూడు పాదాలకు సంకేతం.

### అజిన ధారణ మౌంజీ బంధన

అజినం: జింక చర్మాన్ని (కృష్ణజినం) ధరింపజేస్తారు (ప్రస్తుతం చిన్న ముక్కను జంధ్యానికి కడతారు) ఇది ఏకాగ్రతకు గుర్తు.

### మౌంజీ బంధనం

ముంజ గడ్డితో చేసిన నూలు తాడును మొలతాడుగా కడతారు. ఇది ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది.

**బ్రహ్మోపదేశం:** తండ్రి గురువుగా మారి, కుమారుడి చెవిలో గాయత్రీ మంత్రాన్ని ఉపదేశిస్తారు. దీనిని శిష్యుడికి మరియు దైవానికి మధ్య అనుసంధానంగా భావిస్తారు. ఆ సమయం నుండి బాలుడు 'బ్రహ్మచారి' అవుతాడు.

**భిక్షాటనం:** ఉపనయనం అయిన వెంటనే బాలుడు "భవతి భిక్షాందేహి" అని తల్లిని, ఇతర స్త్రీలను భిక్ష అడుగుతాడు. ఇది అహంకారాన్ని విడిచిపెట్టి, వినయాన్ని అలవరుచుకోవడానికి చేసే ప్రక్రియ.

**సమిదాధానం:** బ్రహ్మచారి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అగ్ని కార్యము (సమిధలను అగ్నిలో వేయడం) చేయాలి. ఇది మేధస్సును, తేజస్సును పెంచుతుంది.

**సనాతన ధర్మంలో దీని అంతరార్థం:** ఉపనయనం అంటే "దగ్గరకు తీసుకువెళ్లడం" (ఉప ం నయనం). అంటే గురువు దగ్గరకు, జ్ఞానం దగ్గరకు, పరమాత్మ దగ్గరకు తీసుకువెళ్లే మార్గం.

7. వచ్చిన ప్రముఖుల పేర్లు

రాళ్ళపల్లి ఆనందరావు అదేవిధంగా వారి కుటుంబం, అకెళ్ళ కృష్ణమూర్తి, వారి కుటుంబం, మద్దూరి కృష్ణవేణి వారి కుటుంబం, ఈమని ప్రకాష్ వారి కుటుంబం, ఆకెళ్ల ప్రశాంత్, వారి కుటుంబం, బులుసు విశ్వనాథం వారి కుటుంబం.









### ఆకెళ్ళ నాగ భైరవ ఆరుష్ ఒడుగు బేష్

ఆకెళ్ళ రాధా శ్యామల సాయి కుమార్ దంపతుల ప్రథమ పుత్రుడు ఆకెళ్ళ నాగ భైరవ ఆరుష్ ఒడుగు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో టెక్నాలజీ దూసుకెళ్తున్న తరుణంలో దశాబ్దాల క్రితం జరిగే విధంగా నిర్వహించిన ఒడుగు కార్యక్రమం అద్భుతం, అద్వితీయం. ఒడుగు కార్యక్రమం లైవ్ ఏర్పాటుచేసి కార్యక్రమానికి హాజరైన బంధు మిత్రులు తిలకించే విధంగా ఏర్పాటు చేశారు. ఆకెళ్ళ రాధా శ్యామల ఆకెళ్ళ సాయికుమార్, ఆకెళ్ళ రాధా శ్యామల ఆకెళ్ళ సాయికుమార్ ప్రథమ పుత్రుడు వటువు చిరంజీవి ఆకెళ్ళ నాగ భైరవ ఆరుష్ ఉపనయము నిర్వహించేందుకు దైవజ్ఞులచే సుమూర్తము నిశ్చయించారు.

**వేదిక:** ఆసియాలోనే అతిపెద్ద కాలనీగా పేరొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రోడ్ నెంబర్ వన్ లో గల ఇంటి నెంబర్ ఎమ్ఐజిహెచ్-104 నందు అత్యంత వైభవముగా ఒడుగు కార్యక్రమం నిర్వహించారు.

### ఆరుష్ ను ఆశీర్వదించిన పెద్దలు

ఈ కార్యక్రమానికి దైవజ్ఞ పురోహితులు నిర్వహించగా పెద్దలు, పుర ప్రముఖులు, బంధు మిత్రులు హాజరై వటువు చిరంజీవి ఆకెళ్ళ నాగ భైరవ ఆరుష్ ఉపనయము కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు.

### ఆదర్శంగా నిలిచిన ఆకెళ్ళ నాగ భైరవ ఆరుష్ ఒడుగు

ఆకెళ్ళ రాధా శ్యామల సాయి కుమార్ దంపతుల ప్రథమ పుత్రుడు ఆకెళ్ళ నాగ భైరవ ఆరుష్ ఒడుగు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో టెక్నాలజీ దూసుకెళ్తున్న తరుణంలో దశాబ్దాల క్రితం జరిగే విధంగా నిర్వహించిన ఒడుగు కార్యక్రమం అద్భుతం, అద్వితీయం. ఒడుగు కార్యక్రమం లైవ్ ఏర్పాటుచేసి కార్యక్రమానికి హాజరైన బంధు మిత్రులు తిలకించే విధంగా ఏర్పాటు చేశారు.



### అద్భుతమైన విందు

ఆకెళ్ళ నాగ భైరవ ఆరుష్ ఒడుగు సందర్భంగా హాజరైన పెద్దలు, బంధు మిత్రులు, పుర ప్రముఖులకు అద్భుతమైన శాఖాహారం ఏర్పాటు చేశారు. తెలుగు వారి రుచుల మేళవింపు అసలు సిసలైన శాకాహారం స్వీకరించారు. రుచికరమైన బొబ్బట్లు, ఇతర స్వీట్లు, పులిహోర, వెజిటేరియన్ బిర్యానీ, గుత్తి వంకాయ, బెండకాయ వేపుడు, మామిడికాయ పప్పు, సాంబార్, రసం, పెరుగు పచ్చడి, ఆరు రకాల పచ్చళ్ళు, అసలు సిసలైన నెయ్యి, వైట్ రైస్ తో పాటు పాపడ్, ఐస్ క్రీమ్ లు వడ్డించి శభాష్ అనిపించుకున్నారు.